# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 398 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.18.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## మా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఓ కుటుంబం(కేసీఆర్) కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని పడదోసి తాము అధికారంలోకి వచ్చేందుకు ఆది నుంచి కుట్రలు పన్నిందని వ్యాఖ్యానించారు. అయితే.. ఎప్పటికప్పుడు ప్రజల మద్దతుతో తాము ఆ కుట్రలను ఛేదిస్తున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఆ కుటుంబం జీర్ణించుకోలేక పోతోందని దుయ్యబట్టారు. అందుకే.. ప్రతి చిన్న విషయాన్నీరాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు మంచి చేస్తుంటే.. దానిపైనా విమర్శలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తాజాగా 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాము గద్దె నెక్కిన ఆరు మాసాల్లోనే రైతులకు రుణ మాఫీ చేశామన్నారు. సుమారు లక్ష కోట్లకు పైగా సొమ్మును రైతులకు రుణ మాఫీ రూపంలో అందించామని చెప్పారు. గత పాలకులు పదేళ్లలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఆరు మాసాల్లోనే చేసి చూపిందని.. దీంతో వారి కడుపు మంట మరింత పెరుగుతోందని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వాన్నికూల్చేసేందుకు కుట్రలు పన్నుతూనే ఉన్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శవ రాజకీయాలుచేస్తున్నారని బీఆర్ ఎస్ పై విమర్శలు గుప్పించారు. ఎవరు ఏ విధంగా చనిపోయినా.. దానిని తమ ప్రభుత్వానికి అంటగడుతున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. అయినా.. తమ ప్రభుత్వం ఎవరినీ చనిపోవాలని కోరుకోద న్నారు. రైతులకు సాధ్యమైనంత మేలు చేస్తున్నామని చెప్పారు. సర్పంచులను గత ప్రభుత్వం ఏడిపించిందని.. పోలీసులతో



కేసులు పెట్టించిందని పేర్కొన్నారు. "గత సీఎం అందినకాడికల్లా అప్పులు చేసి రాష్ట్రాన్ని రూ. 8 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టారు. ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేని పరిస్థితికి దిగజార్చారు. రిటైర్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ చెల్లించలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు. మేం వచ్చాక వాటిని సరిచేస్తున్నాం. ఇప్పుడు నెల నెలా జీతాలను టైం ప్రకారం ఇస్తున్నాం" అని తెలిపారు. ఫోన్‌ట్యాపింగ్ విషయంపై స్పందిస్తూ.. గతంలో ఏ ఇద్దరు వ్యక్తులు ఫోన్లు మాట్లాడుకున్నా.. భయపడే పరిస్థితికి తీసుకువచ్చార ని సీఎం రేవంత్ అన్నారు. చివరకు పడక గదిలో కూడా ఫోన్లు మాట్లాడుకునే స్వేచ్ఛ లేకుండా చేశారని అన్నారు. " అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌తో అరాచకం చేశారు. భార్యాభర్తలు కూడా ఫోన్‌లో స్వేచ్ఛగా మాట్లాడుకోలేని పరిస్థితి కల్పించారు. ఇప్పుడు అన్నీ నంగనాచి కబుర్లు చెబుతున్నారు. విచారణకు పిలిస్తే.. అరెస్టు చేసి జైల్లో పెడతారా? అని ప్రశ్నిస్తున్నారు. ఇవన్నీ.. ప్రజలు చూసే వారికి తగిన విదంగా బుద్ధి చెప్పారు." అని రేవంత్ వ్యాఖ్యానించారు.

## ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్తా అని అంటున్నారు విమర్శలగుప్పించిన సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

హైదరాబాద్ ఫార్ములా ఈ కేసులో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసింది ఈ క్రమంలో ఆయన తాను విచారణకు ఎన్నిసార్లు పిలిచిన వస్తానని. అవసరమైతే జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు ఈ విషయంలో మంత్రి సీతక్క కే.టి ఆర్ పై విమర్శలు ఇప్పించారు కేటీఆర్ అందుకే సీఎం రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు కేటీఆర్ కవితకు మధ్య పోటీ నెలకొందని అన్నారు. కవిత జైలుకు పోయి వచ్చి బీపీ జెండా ఎత్తుకుందని ఇప్పుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లి కొత్త వ్యూహాలు రచించి ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్తా అని అంటున్నారని విమర్శించారు

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త ట్విస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

తన ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయంటున్న వైఎస్ షర్మిల హైదరాబాద్ లోనే ట్యాప్ చేశారంటూ షర్మిల ఆరోపణలు తను ఎవరెవరితో మాట్లాడుతున్నారన్నది ఎప్పటికప్పుడు జగన్ కు చేరవేశారని అనుమానాలు షర్మిల కోసం కోడ్ లాంగ్వేజ్ వాడిన ప్రభాకర్ రావు టీమ్? ట్యాపింగ్ చేస్తున్నట్లు గుర్తించి వ్యక్తిగత ఫోన్లు మార్చిన షర్మిల.

## బీఆర్ఎస్ విలీనానికి ఈటల రోడ్ మ్యాప్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అనూహ్యంగా బీఆర్ఎస్ పాట పాడుతున్నారు. కేసీఆర్ కు మద్దతుగా మాట్లాడుతున్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని పొగుడుతూ.. కాళేశ్వరం కమిషన్ విషయంలో కేసీఆర్ కు అండగా ఉంటూ మీడియా ప్రకటనలు చేస్తున్నారు. ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కమిషన్ ముందు ఇచ్చిన వాంగ్మూలం కూడా హైలెట్ అయింది. ఇప్పుడు ఆయన బీఆర్ఎస్ నాయకుడిగానే కనిపిస్తున్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్ష పదవికి పోటీ పడుతూ ఇలాంటి రాజకీయం ఎందుకు చేస్తున్నారన్నది హాట్ టాపిక్ గా మారుతోంది.

అధ్యక్ష పదవి కోసం వ్యూహాత్మక ఎత్తుగడ

ఈటల రాజేందర్ చాలా వ్యూహాత్మకంగానే బీఆర్ఎస్, కేసీఆర్ అనుకూల కామెంట్లు చేస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. బీజేపీని బీఆర్ఎస్‌లో విలీనం చేసే ప్రక్రియ సాఫీగా సాగాలంటే..దాన్ని అంగీకరించే నాయకుడు ఉండాలి. బండి సంజయ్ బీఆర్ఎస్ నీడను సహించేలా లేరు. ఇతరులు కూడా బీఆర్ఎస్ విలీనాన్ని వ్యతిరేకిస్తారు. కానీ తాను మాత్రం బీఆర్ఎస్ విలీనాన్ని స్వాగతిస్తానన్న సంకేతాలను హైకమాండ్ కు ఈటల పంపుతున్నారు. సాఫ్ట్ గా విలీనం పూర్తవుతుందన్న భరోసాను ఆయన ఇస్తున్నట్లుగా భావిస్తున్నారు.

బీఆర్ఎస్‌ను పొగడాల్సిన అవసరమే లేదు !

ఈటల రాజేందర్ సీనియర్ నాయకుడు. ఎలాంటి రాజకీయాలు చేయాలో ఆయనకు తెలుసు. భారత రాష్ట్ర సమితిలో ఎంత ఘోరమైన పరిస్థితుల మధ్య తాను బయటకు రావాల్సి వచ్చిందో ఆయనకు తెలుసు. జాతీయ పార్టీలో ఇప్పుడు ఆయన పలుకుబడి ఉన్న నేత. కేసీఆర్ కన్నా బెటర్ పొజిషన్ లో ఉన్నారు. ఇప్పుడు మళ్లీ తనను గెంటేసిన పార్టీలోకి వెళ్లాల్సిన



అవసరం లేదు. వెళ్లరు కూడా. చాలా మంది కాళేశ్వరం వాంగ్మూలం తర్వాత ఈటల బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తారని ప్రచారం చేస్తున్నారు. కానీ బీఆర్ఎస్ పార్టీనే బీజేపీలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని ఊహించలేకపోతున్నారు.

హైకమాండ్ ఆలోచనను బట్టే !

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తారా లేదా అన్నది ఇంకా స్పష్టత లేదు. కానీ గతంలో చర్చలు జరిగాయని నిర్ణయం తీసుకున్నారని కవిత చెబుతున్నారు. అది ఎప్పుడైనా జరగవచ్చన్న ఉద్దేశంతోనే కవిత సొంత కుంపటి పెట్టుకుంటున్నారు. కానీ ఇంకా బీజేపీ హైకమాండ్ నుంచి ఎలాంటి స్పందన లేదు. వారు వ్యహాత్మకంగా ఉంటారు. సమయం చూసి నిర్ణయం తీసుకుంటారు. బీఆర్ఎస్‌ను విలీనం చేసుకోవాలనే ప్లాన్ ఉంటే.. ఈటల రాజేందర్ నే అధ్యక్షుడిగా నియమిస్తారని అనుకోవచ్చు. అలాంటి పరిస్థితుల్ని రాజేందర్ వ్యూహాత్మకంగా తెచ్చుకుంటున్నారు.

## హైదరాబాద్ మెట్రోకు అవార్డ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

హైదరాబాద్ మెట్రో రైల్ కు ప్రతిష్టాత్మక రైల్వే సేఫ్టీ ఎక్సలెన్స్ అవార్డ్ వచ్చింది. ఈ నెల 13న ఢిల్లీలో జరిగిన ఎకనమిక్ టైమ్స్ ఇన్ ఫ్రా రైల్ షో 2025లో ఈ అవార్డ్ దక్కించుకుంది. భద్రత, సుస్థిరత, సాంకేతికత, డిజిటల్ ఆవిష్కరణలు, అర్బన్ కనెక్టివిటీలను దృష్టిలో ఉంచుకుని వీటిని ఇస్తారు.

## కొచ్చి-ఢిల్లీ విమానానికి బాంబు బెదిరింపు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

నాగ్ పూర్ లో ఇండిగో ఎయిర్ లైన్స్ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్ విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న అధికారులు.

## వచ్చే నెలలోనే స్థానిక ఎన్నికలు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

వారం, పది రోజుల్లో మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం కేబినెట్లో నిర్ణయం జరిగేదాకా బయట మాట్లాడొద్దని సూచన బనకచర్లపై కేంద్రం దగ్గరే తేల్చుకుందామని వెల్లడి ఇందుకోసం 18, 19 తేదీల్లో ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయం హైదరాబాద్, వచ్చే నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని.. ఇందుకు సిద్ధంగా ఉండాలని మంత్రులకు సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. వారం, పది రోజుల్లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుందామన్నారు. స్థానిక ఎన్నికల విషయంలో కొందరు మంత్రులు చేస్తున్న ముందస్తు ప్రకటనలపై సీఎం అసహనం వ్యక్తంచేశారు. కేబినెట్?లో ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే ఎన్నికలపై మాట్లాడడం కరెక్ట్ కాదన్నారు. పైగా ఈ అంశం హైకోర్టులో ఉన్న విషయం గుర్తుపెట్టుకుంటే మంచిదని సూచించారు. మంత్రులు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయకుండా.. స్థానిక ఎన్నికలపై ప్రకటనలు చేయడం ఏంటి? ముందు ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేస్తోందో చెప్పుకోవడంపై దృష్టి పెట్టండి" అంటూ సీఎం అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్కంట్రోల్ సెంటర్?లో సోమవారం సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక ఎన్నికలకు వెళ్లేముందు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు. లీగల్సమస్యలు వస్తే పార్టీ పరంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి




ఎన్నికలపై ముందుకు వెళ్లాల్సి ఉంటుందని మంత్రులకు సూచనప్రాయంగా తెలిపారు.ల హైకోర్టులో స్థానిక ఎన్నికలపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని, అది త్వరలోనే క్లియర్ అవుతుందని సీఎం పేర్కొన్నట్టు తెలిసింది. ఈ నెల చివరి వారంలో కేబినెట్ సమావేశం ఏర్పాటుచేసి లోకల్బాడీ ఎన్నికల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకుందామని స్పష్టం చేశారు. ముందు సర్పంచ్ ఎన్నికలా? లేదంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలా? అనేదానిపై ఆ రోజే డిసైడ్ చేయాలనే అభిప్రాయానికి వచ్చారు.

మంత్రులు పనితీరు మెరుగు పర్చుకోవాలి

"మనది రైతు సంక్షేమ ప్రభుత్వం. ఈసారి వానాకా లం సీజన్ ముందే వచ్చినందున పెట్టుబడి సాయం కూడా ముందే ఇద్దాం. అందుకే రైతు నేస్తం కార్యక్ర మం ద్వారా రైతు భరోసాను కూడా సోమవారం నుంచే ప్రారంభించాం.." అని మంత్రులకు సీఎం తెలిపారు. గతానికి (మిగతా 3 లో)

## ఇరాన్ ప్రజలకు ట్రంప్ బెదిరింపులు



నివాస్ న్యూస్ ప్రతినిధి

వాషింగ్టన్ : ఇరాన్ ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్, అమెరికాలు బెదిరింపులకు దిగుతున్నాయి. ఇజ్రాయిల్ దాడులు ఒకవైపు కొనసాగుతుండగానే, ఆ దేశంతో పాటు, అమెరికా కూడా ఇరాన్ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నించింది. జి-7 సదస్సుకోసం కెనడాకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒకరోజు ముందుగానే తన పర్యటనను ముగించుకుని హుటాహుటిన వాషింగ్టన్‌కు బయలుదేరారు.

## యోగా మన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం:ప్రధాని మోదీ



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17

యోగా మన గొప్ప సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవం సందర్భంగా మోదీ సందేశంతో కూడిన లేఖను విడుదల చేశారు. యోగా దినోత్సవంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 21న విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 'యోగా.. ఒక భూమి, ఒక ఆరోగ్యం' అనే థీమ్‌తో ముందుకువెళ్తున్నట్లు చెప్పారు. యోగా ద్వారా మరింత ఆరోగ్యకరమైన, ప్రశాంతమైన జీవితం లభిస్తుందన్నారు.

## మంత్రి. వాకిటి శ్రీహరి కి ఘనంగా స్వాగతం పలికిన ఉమ్మడి జిల్లా నాయకులు




మహబూబ్ నగర్: నివాస్ న్యూస్ ప్రతినిధి. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మరియు మత్స్య శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని ఘనంగా స్వాగతం పలికిన ఉమ్మడి పాలమూరు జిల్లా ముఖ్యనాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా వారు పండుగ సాయన్న విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి పలు విభాగాల చైర్మన్ లు మరియు ముఖ్య నాయకులు.

## వడ్వాట్ గ్రామం లో విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

### బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి. మాజీ:సర్పంచ్ జి.రవీందర్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం వడ్వాట్ గ్రామం.లో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలంలోని వడ్వాట్ గ్రామానికి చెందిన వాకిటి మారెప్ప అనే రైతుకు రూ. 1,00000/- లక్ష రూపాయల విలువగల ఎద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం ఎద్దులను మేతకు విడిచి పెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ ను తగిలి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా రైతు కన్నీరు మున్నీరైయ్యాడు . ఆ బాధిత రైతుని ప్రభుత్వం, సంబంధించిన ఉన్నత అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని మాజీ: సర్పంచ్ జీ. రవీందర్ కోరారు

## అమ్మ మాట అంగన్వాడి బాట

### సామూహిక అక్షరాభ్యాసానికి హాజరైన ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేవతి



**నివాస్ న్యూస్ బూర్గంపాడు**

బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ పంచాయతీ బత్తులనగర్ అంగన్వాడీ కేంద్రం నందు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సామూహిక అక్షరాభ్యాసానికి ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేవతి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. తదుపరి అంగన్వాడి కేంద్రం ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముసలిమడుగు సెక్టార్ సూపర్వైజర్ జగదాంబగారు, బత్తుల నగర్ పాఠశాల హెచ్ ఎం బాలకృష్ణ చౌహాన్, అంగన్వాడి టీచర్స్ పుల్లమ్మ, నాగరత్నం, హైమావతి, జ్యోతి, గంగమ్మ, రత్నకుమారి, ఆశా వర్కర్ కమలమ్మ, పోషణ అభియాన్ శంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన డి.ఈ.డి కళాశాల ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానం: ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఎఎస్



**నివాస్ న్యూస్ భద్రాచలం**

2025 -27 విద్యా సంవత్సరానికి గాను గిరిజన డి ఎల్ ఈ డి కళాశాల 11వ బ్యాచ్ కి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో మొత్తం 50 సీట్లు కలవని దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఏజెన్సీ ప్రాంత వాసులు అయ్యి ఉండాలని, విద్యార్థులు ఇంటర్మీడియట్ లో కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. ఈనెల జూన్ 16 నుండి జూలై 10వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. దరఖాస్తు చేయు అభ్యర్థులు ప్రిన్సిపాల్, డి ఎల్ ఈ డి కళాశాల చర్ల రోడ్డు భద్రాచలం నందు సంప్రదించాలని, ఈ దరఖాస్తులు ఉట్నూరు మరియు ఏటూరునాగారం ఐటీడీఏలలో కూడా లభిస్తాయని ఆయన అన్నారు. మరిన్ని వివరాల కొరకు ప్రిన్సిపాల్ వైకెడి భవాని ఫోన్ నెంబర్లు 9959575539,, 9949493416 లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## సినీ నటి రమ్యశ్రీపై కత్తితో దాడి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

సినీ నటి రమ్య, ఆమె సోదరుడిపై దుండగులు కత్తితో దాడి చేశారు. మంగవారం హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఎఫ్ సి ఐ కాలనీ లే అవుట్ రోడ్డులో హైడ్రా మార్కింగ్ చేపట్టింది. ప్లాట్ ఓనర్స్ సమక్షంలో హైడ్రా అధికారులు రోడ్లు మార్కింగ్ చేస్తుండగా.. వీడియో తీస్తున్న ప్లాట్ యజమానులపై, తనపై, తన సోదరుడిపై సంధ్యా కన్వెన్షన్ యజమాని శ్రీధర్ రావు అనుచరులు దాడి చేసినట్టు రమ్య తెలిపింది.

## కారు నుండి దిగమని కోరినందుకు పెట్రోల్ పంప్లో పనిచేస్తున్న ఉద్యోగి ఛాతీపై రివాల్వర్ గురిపెట్టి దాడి చేసిన యువతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

ఉత్తరప్రదేశ్ - హర్దోయ్ జిల్లాలోని పెట్రోల్ పంప్లో పనిచేస్తున్న ఉద్యోగి ఛాతీపై యువతి రివాల్వర్ గురిపెట్టి దాడి కారులో సిఎన్?జి నింపుతున్నప్పుడు పంప్ ఆపరేటర్ కారులో కూర్చున్న వ్యక్తులను కిందకు దిగమని కోరడంతో ఈ వివాదం షాబాద్ ప్రాంతానికి చెందిన ఎహ్సాన్ ఖాన్ ఆదివారం సాయంత్రం 6 గంటలకు బిల్ గ్రామ్ కొత్వాలి ప్రాంతంలోని సాండి రోడ్లోని పెట్రోల్ పంపుకు తన కుమార్తె సురీష్ ఖాన్ అలియాస్ అరిబా, భార్య హుస్న్ బానోతో కలిసి కారులో వచ్చారు అయితే సిఎన్?జి నింపుతుండగా, వారిని కారు నుంచి దిగమని కోరిన ఉద్యోగి రజనీష్ కుమార్ వారు దిగకపోవడంతో కారులో సిఎన్?జి నింపడానికి నిరాకరించిన ఉద్యోగి రజనీష్ కుమార్ దీంతో ఉద్యోగి ఛాతీపై రివాల్వర్ గురిపెట్టి దాడికి దిగిన యువతి ఉద్యోగి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి.. యువతిని, ఆమె తండ్రిని అదుపులోకి తీసుకుని లైసెన్స్ పొందిన రివాల్వర్ను స్వాధీనం చేసుకున్న పోలీసులు,

## జగన్ సత్తెనపల్లి పర్యటన దేనికోసం?




అమరావతి బ్యూరో : వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్రెడ్డి ఈ నెల 18న సత్తెనపల్లి పర్యట దేనికోసం? అని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రశ్నించారు.

## వర్కూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరన్ని ప్రారంభించిన మాగనూర్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0. మాగనూర్ మండలంలోని వర్కూర్ గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ మాగనూరు సర్పంచ్ మాగనూరు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ మండలం శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ. రవికుమార్ వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో మాగనూరు మండలం వర్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా120మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా52 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, వర్కూర్ గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాలైన నేరుడుగం, నేర్గం దొడ్డి ఇతర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే కృష్ణ మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు - మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు మాగనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు - వర్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమప్ప, తిప్పయ్య, కృష్ణ , అనిల్ , మొగులప్ప , నరసింహ ,సామాన్య ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లికి వందనంతో పేద విద్యార్థుల చదువుకు చేయూత : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

### విద్యార్థులతో కలిసి సీఎం చంద్రన్న, మంత్రి లోకేష్ లకు ఎమ్మెల్యే పాలాభిషేకం విద్యార్థులకు యూనిఫాం, స్కూల్ కిట్ పంపిణీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



సత్యవేడు ప్రభుత్వం పంపిణీ చేసిన తల్లికి వందనం పేద విద్యార్థుల చదువుకు చేయూతనందుస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం అన్నారు. వరదయ్యపాలెం మండలం లోని అంబికా పురం జడ్పీ హైస్కూల్ కు సోమవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేరుకొని విద్యార్థులకు ప్రభుత్వం అందించిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా సామగ్రి కిట్ లను పంపిణీ చేశారు. ఈ కిట్ లో విద్యార్థుల యూనిఫాం దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్ట్, షూ, సాక్స్, డిక్షనరీ వంటి వస్తువులు ఉన్నాయన్నారు. అంబికా పురం లోని ఈ పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల నుండి తాజాగా తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో ఉన్నత పాఠశాల గా అప్ గ్రేడ్ కావడం విశేషమని ఎమ్మెల్యే గుర్తు చేశారు. చిన్న పాండూరు సచివాలయం పరిధిలో మొత్తం 556 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం నగదు జమ కావడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్న అందరికీ తల్లికి వందనం పథకం వర్తింప చేయడం సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికే దక్కిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు సన్న బియ్యం తో నాణ్యమైన భోజనం అందించడంలో మంత్రి శ్రీ నారా లోకేష్ గారి చొరవ అభినందనీయం అని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం చివరగా పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు చిరంజీవి, బిజెపి మండల అధ్యక్షులు దిలీప్, కూటమి పార్టీలకు చెందిన నాయకులు రమేష్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సురేష్ రెడ్డి, తులసి, పద్మనాభ రాజు, సుబ్రమణ్యం రాజు, బాల రాజు, నంద, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పంలో మహిళపై దాడి

### అప్పు తీర్చలేదని మహిళను చెట్టుకు కట్టేసి దాడి చేసిన ఘటన చంద్రబాబు ఆగ్రహం

**ఆంధ్రప్రదేశ్ హివాస్ న్యూస్ జూన్ 17**



కుప్పంలో ఓ మహిళను చెట్టుకు కట్టి దాడి చేసిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. ఈ ఘటనపై ఇప్పటికే జిల్లా ఎస్పీతో సీఎం మాట్లాడారు. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలను హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నారు.

చిత్తూరు జిల్లా కుప్పం పురపాలిక పరిధిలోని నారాయణపురానికి చెందిన తిమ్మరాయప్ప అదే గ్రామానికి చెందిన మునికన్నప్ప వద్ద రూ. 80 వేలు అప్పు తీసుకున్నాడు. అప్పుల భారం భరించలేక ఊరు విడిచిపెట్టి వెళ్లిపోగా.. అతని భార్య శిరీష పుట్టిల్లు శాంతిపురం మండలం కెంచనబల్లలో ఉంటూ బెంగళూరులో కూలి పనులు చేసుకుంటూ కుమారుడిని పోషిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం నారాయణపురం పాఠశాలలో కుమారుడి టీసీ తీసుకునేందుకు వచ్చిన శిరీషను మునికన్నప్ప, అతని భార్య మునెమ్మ, కుమారుడు రాజా, కోడలు జగదీశ్వరి పట్టుకొని.. భర్త తీసుకున్న డబ్బు చెల్లించాలని ఆమెతో వాగ్వాదానికి దిగారు. శిరీషను చెట్టుకు కట్టి దాడి చేయగా.. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళను విడిపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## గుడి పేరుతో ఇళ్లు తొలగించే కుట్ర

తుళ్లూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి రాజధాని గ్రామం మల్కాపురం పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. అరుపులు, కేకలు,వాగ్వావాదాలు జరిగాయి. గ్రామసభకు ప్రత్యేక అధికారిగా ఆర్డబ్ల్యుఎస్ ఏఈ ఎంఎస్కె రేష్మ హాజరయ్యారు. సభ ప్రారంభం కాగానే పంచాయతీ కార్యదర్శి కె.సాంబశివరావు సభకు వచ్చిన అర్జీల గురించి వివరించారు. ఎస్టీ కాలనీకి చెందిన కొంతమంది మాట్లాడుతూ కాలనీలోని అతి పురాతన శివాలయం, శిలా శాసనాల పున:నిర్మాణం పేరుతో ఎన్నో ఏళ్లుగా తాము నివాసం ఉంటున్న ఇళ్ల తొలగింపునకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది.


# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య



**మంచిర్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 17**

మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని జయశంకర్ కాలనీకి చెందిన అక్షయ అనే విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ గణితంలో ఫెయిలయ్యి సప్లిమెంటరీ పరీక్ష రాయగా, అందులోనూ ఫెయిల్ అవ్వడంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న అక్షయ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దాస్ తండాకు చెందిన గుగులోత్ హారిక (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో బాటనీ పరీక్ష ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ రాయగా అందులోనూ ఫెయిల్ అవ్వడంతో, ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న హారిక సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహబత్ పూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ (18) ఇంటర్ సెకండ్ ఇయర్ లో ఫెయిల్ అవ్వడంతో, సప్లిమెంటరీ పరీక్షలు రాసి అందులో ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అవ్వడంతో మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న వెంకటరమణ

# తిరుపతిలో కూటమి నేతల కబంధ హస్తాల్లోకి విలువైన భూములు



కౌన్సిల్ సాధారణ సమావేశము

తిరుపతి నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశము తేది:18.06.2025 ఉదయం 10.00 గంటలకు S.V.University (అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్) సెనేట్ హాల్ నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

కనుక గౌరవ శాసనసభ సభ్యులు, గౌరవ పార్లమెంటు సభ్యులు మరియు గౌరవ శాసన మండలి సభ్యులు (ఎక్స్ అఫిషియో మెంబర్స్), గౌరవ డిప్యూటీ మేయర్లు, గౌరవ కార్పొరేటర్లు మరియు గౌరవ కో-ఆప్షన్ సభ్యులు తేది:18.06.2025 ఉదయం 10.00 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశమునకు సెనేట్ హాల్ నందు హాజరు కావలసినదిగా కోరడమైనది.

మేయర్,
నగరపాలకసంస్థ, తిరుపతి.

అజెండా


తిరుపతి నగరమునందు టి.పి.ఏరియాలో తూర్పు పోలీస్ స్టేషన్ ప్రక్కన నగరపాలక సంస్థకు చెందిన భవనమును లీజు పద్ధతి ద్వారా నిర్వహించుటకు ఇదివరకే గుత్తేదారునికి అప్పగించడమైనది. గుత్తేదారుడు సదరు భవనమును దాలుక్య హోటల్ గా మార్పు చేసి నిర్వహించుకొనుచుండినాడు. లీజు కాలపరిమితి పూర్తి అయినందువలన తిరిగి సదరు భవనమును మరియు స్థలమును నగరపాలక సంస్థ వారు స్వాధీన పరచుకోవడం జరిగినది. సదరు భవనమును మరియు స్థలము యొక్క మొత్తం వైశాల్యం 77 సెంట్లు. సదరు 77 సెంట్ల స్థలమును ఎ.పి. మునిసిపాలిటిస (అక్విజేసన్ అండ్ ట్రాన్స్ఫర్ అఫ్ ఇమూవబల్ ప్రాపర్టీ) రూల్స్ 1967 మరియు వీటికి అనుబంధ నిబంధనలు మరియు ఎ.పి. మునిసిపల్ కార్పొరేషన్ చట్టము 1955 నందలి సెక్షన్ 148 మేరకు ప్రభుత్వము వారి అనుమతితో నిబంధనల మేరకు టెండర్ / బహిరంగ వేలము ద్వారా విక్రయించి, సదరు విక్రయ సొమ్ముతో సిటి ఆపరేషన్ సెంటర్ నిర్మాణమును పూర్తి చేయవచ్చును.

కావున సదరు స్థలమును బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు విక్రయించగా వచ్చిన మొత్తంతో సిటి ఆపరేషన్ సెంటర్ను (నగరపాలక సంస్థ కార్యాలయము) పూర్తి చేసుకొనుటకు అనుమతి కొరకు తగిన ప్రతిపాదనలను ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరడమైనది.

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 17**

కోట్ల రూపాయల విలువ చేసే స్థలాలు. కారుచవకగా హాం ఫట్?

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. కొత్తగా 200 రైళ్లు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

రైలు ప్రయాణికులకు శుభవార్త. కొత్తగా 200 రైళ్లు పట్టాలెక్కనున్నాయి. 'ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్తగా 50 నమో భారత్ రైళ్లు, 100 మెమూ రైళ్ల, 50 అమృత్ భారత్ రైళ్లు' అంటూ కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అత్యాధునిక వసతులతో కూడిన ఈ రైళ్ల వీడియోను ఆయన షేర్ చేశారు. అయితే, ఈ రైళ్లు ఏయే స్టేషన్లు/డివిజన్లలో అందుబాటులోకి వస్తాయనే వివరాలను మాత్రం పేర్కొనలేదు.

# హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ప్రభుత్వం అనుమతి



**హైదరాబాద్, జూన్ 17**

ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.19,579 కోట్లు కారిడార్ 9లో ఎయిర్పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీ వరకు 39.6 కిలోమీటర్లు కారిడార్ 10లో జేబీఎస్ నుంచి మేడ్చల్ వరకు 24.5 కిలోమీటర్లు కారిడార్ 11లో జేబీఎస్ నుంచి శామీర్ పేట్ వరకు 22 కిలోమీటర్లు మొత్తం 86.1 కిలోమీటర్ల మెట్రో ప్రాజెక్టు పరిపాలనా అనుమతిని డీపీఆర్ కు జత చేసి కేంద్రానికి పంపనున్న తెలంగాణ ప్రభుత్వం పాతబస్తీ మెట్రో అనుసంధానానికి రూ.125 కోట్లు విడుదల

## మొదటి పేజీ తరువాయి

# వచ్చే నెలలోనే స్థానిక ఎన్నికలు మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ

భిన్నంగా ఈ సారి జూన్ నెల పూర్తయ్యేలోపే రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు చెల్లిస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ పథకాలను మంత్రులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మంత్రులు వారి శాఖల్లో అమలవుతున్న స్కీములు, ఇతర సంస్కరణలు, కార్యక్రమాలపై నెలవారీగా టార్గెట్లు పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం సూచించారు.

అప్పుడే పనితీరు మెరుగుపడుతుందన్నారు. డిపార్ట్మెంట్లలో ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేయాలన్నారు. కొత్తగా వచ్చిన ఇన్చార్జి మంత్రులతో.. ఆయా జిల్లాల మంత్రులు సమన్వయం చేసుకోవాలని తెలిపారు. జోడెడ్ల మాదిరి అభివృద్ధి పనుల్లో ముందుండాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇక ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రం దగ్గరే తేల్చుకోవాలని డిసైడ్ అయినట్లు సీఎం మంత్రులకు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో కేంద్ర జలశక్తి మంత్రిని కలిసి తెలంగాణ అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తామని.. ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ కోసం కూడా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అపాయింట్మెంట్రాగానే ఆయనను కూడా కలుస్తామని సీఎం మంత్రు లకు వివరించారు.

# న్యాయస్థానం చేసే పని కూడా పోలీసులే చేస్తారా?




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 17**

పోలీసులు శాంతి భద్రతల కంటే సివిల్ విషయాల్లోనే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు సివిల్ విషయాల్లో జోక్యం చేసుకుంటున్న పోలీసుల పట్ల హైకోర్టు సీరియస్ హైదరాబాద్ – బార్కస్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి స్థలంపై హైకోర్టులో పిటిషన్ వేయగా, ఆ పిటిషన్ ను వెనక్కి తీసుకోవాలని బాధితుడిని బెదిరించిన పోలీసులు దీంతో పోలీసులు బెదిరిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించిన బాధితుడు బాధితుడు ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, పోలీసులపై తీవ్రంగా మండిపడ్డ హైకోర్టు శాంతి భద్రతలకంటే సివిల్ విషయాల్లోనే ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు ఎందుకు ? హైకోర్టులో ఉన్న పిటిషన్ ను వెనక్కి తీసుకోమని చెప్పడానికి మీరెవరు ? అంటూ పోలీసుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు ధర్మాసనం ఎన్ని సార్లు చెప్పినా మీరు మారరా ? ఎండలో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారికి పోలీస్ స్టేషన్లో కనీసం మంచి నీళ్ళు కూడా ఇవ్వరు, స్టేషనరీ కూడా ఫిర్యాదుదారుడే తెచ్చుకోవాలని చెప్తున్నారని పోలీసులపై మండిపడ్డ హైకోర్టు ఇకనైనా పోలీసులు తమ వైఖరి మార్చుకోవాలని, బాధితుడిని బెదిరించిన పోలీసులపై విచారణ జరపాలని ఆదేశించిన హైకోర్టున్యాయస్థానాలు చేసే పని చేయడానికి ప్రయత్నించడం ఆపేయాలని, సివిల్ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని పోలీసులను హెచ్చరించిన హైకోర్టు

# 1.2లక్షలు. ఏసీబీ వలలో జీఎచ్ఎంసీ ఏఈఈ




**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 17**

జిహెచ్ఎంసిలోని కాప్రా సర్కిల్–I అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏ ఈ ఈ) బి. స్వరూపను మంగళవారం తెలంగాణ అవినీతి నిరోధక బ్యూరో (ఏ సి బి) అరెస్టు చేసింది. ఫిర్యాదుదారుడు చేసిన పనికి కొలత పుస్తకంలో రాయడానికి అధికారిక అనుకూలంగా వ్యవహరించినందుకు ఫిర్యాదుదారుడి నుండి స్వరూప రూ.1.20 లక్షల లంచం తీసుకున్నట్లు ఏ సి బి. అధికారులు తెలిపారు. ఏ ఈ ఈతన ప్రజా విధిని సక్రమంగా మరియు నిజాయితీగా నిర్వహించిందని, ఆమె వద్ద నుండి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ఏ సి బి అధికారులు ఆమెను నాంపల్లిలోని ఏసిబి కేసుల ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరిచారు, ఆ తర్వాత కోర్టు ఆమెను జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# కరీంనగర్ జడ్పీ కార్యాలయంలో లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారులు



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 17**

కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఏసీబీ తెలంగాణ సమయం ప్రతినిధి, కరీంనగర్, జూన్ 17: కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం లంచం ఉదంతం చోటు చేసుకుంది. వాహన బిల్లుల చెల్లింపుకు సంబంధించి రూ.8వేల లంచం తీసుకుంటున్న ముగ్గురు అధికారులపై ఏసీబీ అధికారులు దాడి నిర్వహించి ఇద్దరిని పట్టుకున్నారు.ఏసీబీ సమాచారం మేరకు, అసిస్టెంట్ ఇంజినియర్ శరత్, సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్ లు రూ.8,000 లంచం తీసుకుంటుండగా అధికారులకు రెడ్ హ్యాండెడ్గా చిక్కారు. ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఇలాంటి ఘటనలతో ప్రభుత్వ శాఖల్లో పారదర్శకతపై ప్రజల్లో తిరుగుబాటు భావనలు వ్యక్తమవుతున్నాయి.

# ఎవరెవరోచివరికి ఎవరెవరో?

**పీవిఆర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంతో రచ్చ రచ్చ**

**షాద్ నగర్ ఫోన్ ట్యాపింగ్ లో ఇంకా ఎవరెవరు ఉన్నారు అన్నది ప్రశ్న**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫోన్ ట్యాపింగ్ పై అనుమానాలు**

**కీలక నేతల, ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారా?**

**షాద్ నగర్ లో సంచలనం రేపిన ఫోన్ టాపింగ్ వ్యవహారంప్రతి నోటా ఇదే మాట**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

ఎన్నికల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించి ప్రస్తుతం విచారణకు వచ్చిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో సంచలనం రేగింది. షాద్ నగర్ బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ ఇది వెలుగులోకి రావడంతో నియోజకవర్గంలో ఇంకా ఎంతమంది నాయకుల, ప్రముఖుల ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందన్నది? ప్రస్తుతం అనుమానంగా మారింది. ముఖ్యంగా గత స్థానిక ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు, స్థానికంగా వివిధ పార్టీలలో కీలకంగా ఉన్న నాయకుల పైన కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీని గురించి పూర్తిగా అవగాహన రావాలంటే మనం ఒక్కసారి అసెంబ్లీ ఎన్నికల సమయంలోకి వెళ్ళాలి..

ఎన్నికలు ఇలా

షాద్ నగర్ నియోజకవర్గంలో ఎన్నికలు చాలా ఆసక్తికరంగా జరిగాయి. బీఆర్ఎస్ నుంచి 2014 గతంలో గెలుపొందిన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు టికెట్ ఇవ్వగా, కాంగ్రెస్ పార్టీ వీర్లపల్లి శంకర్ కు టికెట్ ఇచ్చింది. బిజెపిలో మాత్రం మొదటి నుంచి ఆశలు పెట్టుకున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని పక్కనపెట్టి అందె బాబయ్యకు టికెట్ ఇవ్వడం జరిగింది. ఇక బీఆర్ఎస్ లో కీలకంగా ఉన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్యాంసుందర్ రెడ్డి, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి లాంటి వాళ్లు కాంగ్రెస్ కు అండగా నిలబడి అంజయ్య యాదవ్ ను ఎలాగైనా ఓడించాలని కంకణం కట్టుకున్నారు. మరోవైపు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి బిజెపి నుంచి తప్పుకొని ఒక పార్టీ సింబల్ మీద సింహం గుర్తుతో పోటీకి దిగారు. మరో నేత శ్రీవర్ధన్ రెడ్డి టికెట్ ఆశించినప్పటికీ బిజెపిలోనే ఉంటూ అందె బాబయ్య గెలుపు కోసం కృషి చేశారు. ఈ ఎన్నికలలో 7123 పైచిలుకు ఓట్లతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విజయం సాధించగా, 33 వేల ఓట్లకు పైగా సాధించి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఒక్కసారిగా వార్తల్లోకి ఎక్కారు. బిజెపికి 8,000 పైచిలుకు ఓట్లు మాత్రమే రావడం గమనార్హం. ఒకవేళ బిజెపి పివిఆర్ కు టికెట్ ఇచ్చి ఉంటే కచ్చితంగా గెలిచి ఉండేవాడని వాదన వినిపించింది. ఇది ఇక్కడి రాజకీయ చిత్రం. అయితే ఇక్కడి రాజకీయ చిత్రాన్ని పూర్తిగా తెలుసుకునే ఉద్దేశంతోనే ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుందని అనుమానాలు ఇప్పుడు వ్యక్తం అవుతున్నాయి.

ఏమో.. వీళ్ళు ఉండవచ్చు..?

అయితే ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ లో బాధితుడిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పేరు తెరమీదకు రావడంతో మిగతా నేతలపై కూడా నిఘా ఉండి ఉండవచ్చు అన్న అనుమానాలు బలపడుతున్నాయి. అప్పటి అధికార పార్టీకి చెందిన అంజయ్య యాదవ్ ను మినహాయిస్తే ప్రస్తుత ఎమ్మెల్యే




వీర్లపల్లి శంకర్ ఫోన్ ను కూడా ట్యాపింగ్ చేసి ఉండవచ్చు అని అనుమానం వస్తుంది. ఈయనతో పాటు ఎన్నికలలో ఆయనకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటిసి శ్యాంసుందర్ రెడ్డి, కాశీనాథ్ రెడ్డి, తాంద్ర విశాల లాంటి నాయకుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసి ఉండాలి. ఎందుకంటే ఎదుటివారి రాజకీయ వ్యూహాలను కనిపెట్టాలంటే ఇలాంటి అవసరమని గత ప్రభుత్వం భావించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక భారతీయ జనతా పార్టీలో కూడా అభ్యర్థి అందె బాబయ్య, అతనికి సహకరించే కీలక నేతల సమాచార సేకరణ కూడా ఫోన్ల ద్వారా తెలుసుకొని ఉంటారని చర్చ జరుగుతుంది. గతంలో కూడా ఫోన్ల ద్వారా ఎదుటి వ్యక్తుల కార్యకలాపాలను కనిపెట్టి వారిని బెదిరించి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు గత ప్రభుత్వం పై ఉన్నాయి. ప్రథమ శ్రేణి ద్వితీయశ్రేణి నాయకులతోపాటు ముఖ్యమైన ప్రముఖుల జర్నలిస్టుల ఫోన్లు కూడా టాపింగ్ అయ్యాయనే అనుమానాలు రేగుతున్నాయి.

పోలీసు అధికారులు కొందరు ఊహించకుండా మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది అన్న ధీమాతో పప్పులో కాలు వేసినట్లు మిగతా పార్టీల నాయకులు అనుకుంటున్నారు. ప్రభుత్వం మారగానే ఫోన్ టాపింగ్ వ్యవహారం ఈ ప్రభుత్వంలో వెలుగుచూడడం సర్వ సాధారణంగా మారింది. తప్పులు చేస్తున్నప్పుడు ఎక్కడో ఏదో ఒక ఆధారం మిగిలి ఉంటుంది. ఇప్పుడు అదే జరిగింది. ఎవరెవరి నెంబర్లు టాపింగ్ కోసం ఇచ్చారో వారికి సంబంధించిన ఫోన్ డేటా రావడంతో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తతంగం వెలుగు చూసింది. గతంలో కొన్ని హార్డ్ డిస్కులు కూడా పోలీసులు మాయం చేశారని అపవాదు ఉంది. కచ్చితంగా నియోజకవర్గం ట్యాపింగ్ చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయం కోసమే కాకుండా ఇంకా వ్యక్తిగత స్వార్థం తదితర అంశాల విషయంలో కూడా ఫోన్లు టాపింగ్ చేసి ఉండవచ్చు అని మేధావులు భావిస్తున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ వ్యవహారంపై విచారణ కొనసాగుతుంది. మరి విచారణలో ఎలాంటి విషయాలు బయటకు వస్తాయో.. ఇంకెన్ని సంచలనాలు చూడాల్సి ఉంటుందో తెలియాల్సి ఉంది..

# హైదరాబాద్ టూ తిరుమల ఫ్లైట్ జర్నీ ఒక్క రోజులో శ్రీవారి దర్శనం చేసుకొని రావొచ్చు. బెస్ట్ టూర్ ప్యాకేజీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఒక్క రోజులో దర్శనం చేసుకుని తిరిగి రావడం కష్టం. అలాంటి వారి కోసమే తెలంగాణ టూరిజం ప్రత్యేక టూర్ ప్యాకేజీని తీసుకొచ్చింది.

తెలంగాణ టూరిజం స్పెషల్ ప్యాకేజీ

తెలంగాణ రాష్ట్రంలోని తిరుమల శ్రీవారి భక్తులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజులో తిరుమల వెళ్లి, స్వామివారిని దర్శించుకుని అదే రోజు తిరిగి వచ్చే ప్రత్యేక టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకువచ్చింది. సాధారణంగా రెండు రోజుల సమయం తీసుకునే ఈ యాత్రను తెలంగాణ టూరిజం ఒక్క రోజులోనే పూర్తి చేయనుంది.

టూర్ వివరాలు ఇలా ఉంటాయి

ఈ ప్యాకేజీ ప్రకారం, ప్రయాణం ఉదయం 6.55 గంటలకు హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ప్రారంభమవుతుంది. ప్రయాణికులు రేణిగుంటకు ఫ్లయిట్లో చేరి, అక్కడి నుంచి కారులో తిరుపతి హోటల్కు తీసుకెళ్తారు. అక్కడ ఫ్రెషప్ అయ్యాక తిరుమలకు వెళ్లి మధ్యాహ్నం 1 గంటలోపు శ్రీవారి దర్శనాన్ని పూర్తి చేస్తారు. తిరిగి తిరుపతికి చేరుకుని హోటల్లో విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంటుంది.

పద్మావతి అమ్మవారి దర్శనం

తిరుమల దర్శనం అనంతరం ప్రయాణికులు తిరుచానూర్కు వెళ్లి పద్మావతి అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమం ముగిశాక తిరిగి




రేణిగుంట విమానాశ్రయానికి తీసుకెళ్లి సాయంత్రం 6.35కు హైదరాబాదు రిటర్న్ ఫ్లైట్కు ఎక్కిస్తారు. రాత్రి 7.45కి హైదరాబాద్ చేరుకుంటారు.

ప్యాకేజీ ధరలు

ఈ వన్ డే టూర్ ధర ఒక్కొక్కరికి రూ. 12,499గా నిర్ణయించారు. ఇందులో విమాన టికెట్, కారులో ప్రయాణం, తిరుమల, తిరుచానూర్లో ప్రత్యేక దర్శనాల ఏర్పాట్లు, హోటల్ ఫ్రెషప్ ఫెసిలిటీ అన్నీ ఉంటాయి. భక్తుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు కంఫర్ట్ను కూడా అందించడమే ఈ ప్యాకేజీ ప్రత్యేకత.

రెండు రోజుల టూర్ ప్యాకేజీ కూడా అందుబాటులో

వన్ డే టూర్తో పాటు, రెండు రోజుల టూర్ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంది. ఈ ప్యాకేజీ ఖర్చు రూ. 15,499గా నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం తెలంగాణ టూరిజం వెబ్సైట్ను సందర్శించండి.

# ఉపాధ్యాయ బదిలీలు పూర్తి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల బదిలీలు పూర్త య్యాయి. మే 21 నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియ ముగిసిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానోపాధ్యాయులు (హెచ్ఎం), స్కూల్ అసిస్టెంట్లు (ఎస్ఎ), భాషా పండితులు (ఎల్పి), వ్యాయామ ఉపాధ్యాయులు (పిఇటి), సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జిటి)కు బదిలీలు, ఉద్యోగోన్నతుల ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా 67,732 మంది



ఉపాధ్యా యులు బదిలీ కాగా, 4,477 మంది ఉద్యోగోన్నతులు పొందినట్లు వెల్లడించారు. ముగిసిన బదిలీలు, ఉద్యోగోన్నతులపై ఏవైనా అభ్యంతరాలుంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏర్పాటు చేసిన జిల్లా, జోనల్ స్థాయి 'సమస్యల పరిష్కార కమిటీ'ని ఉపాధ్యా యులు సంప్రదించవచ్చునని తెలిపారు. తగిన ఆధారాలతో అభ్యంతరాలను కమిటీకి సమర్పించాలని సూచించారు.

# రైతులకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్ 90% సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

హైదరాబాద్, రైతు భరోసా పథకం కింద 9 రోజుల్లో 70,11,984 మంది రైతుల ఖాతాల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తున్నట్లు సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు.

సోమవారం అగ్రికల్చర్ వర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 'రైతు నేస్తం' వేదిక నుంచి ఆయన ఆన్లైన్లో స్విచ్ నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి నిర్వహించారు.

అనంతరం మాట్లాడుతూ.. రైతుల ఆశీర్వాదం లేకుండా ఎవరూ అధికారంలోకి రాలేరని, రైతు సంక్షేమమే పరిపాలనలో ముఖ్య లక్ష్యమని చెప్పారు. 'రైతును రాజును చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తం. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది.. ప్రజా ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రైతుల సంక్షేమం కోసం రూ. లక్ష కోట్లు ఖర్చు పెట్టింది. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నం' అని పేర్కొన్నారు.

నాడు వరి వేస్తే ఉరే అన్నరు

"వరి వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని నాడు కేసీఆర్ అన్నడు. వరి వేయండి.. చివరి గింజ వరకు కొనే బాధ్యత మాది అని చెప్పిన ప్రభుత్వం మాది. చివరి గింజ వరకూ కొంటున్నం. తెలంగాణ రాష్ట్రం వరి పండించడంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఒక్క సంవత్సరంలో 2.80 కోట్ల టన్నుల వడ్లు పండాయి' అని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు. రైతుల కండ్లలో ఆనందం చూస్తున్నామని, ముఖ్యమంత్రిగా తనకు ఇంతకంటే ఇంకేం కావాలని ఆయన అన్నారు. "పేదలకు సన్న బియ్యం ఇచ్చేందుకుగాను సన్న వడ్లు పండించేలా రైతులను ప్రోత్సహించాం. సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తున్నం. సన్న వడ్ల ఉత్పత్తిలోనూ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. రైతుల శ్రమతో రైతులు సన్న వడ్లు పండించడం వల్లే ఇవాళ పేదలకు సన్నంబియ్యం అందించి పేదల కడుపు నింపుతున్నం' అని తెలిపారు.

లీడర్లు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 'రైతు ఆశీర్వాదం లేకపోతే ఎవరూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. ఈ దేశంలో ఎవరు ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కావాలన్నా, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నా రైతుల ఆశీర్వాదం, రైతుల చేయూత ఉండాల్సిందే. వార్డు మెంబర్ కావాలన్నా, సర్పంచ్ కావాలన్నా, ఎంపీటీసీ కావాలన్నా, జెడ్పీటీసీ కావాలన్నా, జిల్లా పరిషత్లో గెలవాలన్నా, శాసనసభలో ప్రాతినిధ్య వహించాలన్నా, పార్లమెంట్కు వెళ్లాలన్నా, ముఖ్యమంత్రి కావాలన్నా రైతులు అండగా నిలబడి ఆశీర్వదిస్తేనే సాధ్యమని బలంగా విశ్వసిస్తున్న' అని ఆయన వివరించారు.

ఇతర పంటలపైనా దృష్టి పెట్టాలి

వరి పంటనే కాకుండా ఇతర లాభసాటి పంటలను పండించాలని రైతులకు సీఎం రేవంత్రెడ్డి సూచించారు. "భూమి సారాన్ని భట్టి ఏ భూమిలో ఏ పండ్ల తోటలు వస్తాయో.. ఏ భూమిలో ఏ కూరగాయలు పండుతాయో.. ఏ భూమిలో ఏ పంట అధిక దిగుబడి వస్తుందో.. పత్తి వస్తుందా, మిర్చి వస్తుందా, లేకపోతే కందులు వస్తాయా అని ఆలోచించి సాగు చేపట్టాలి. మా కొడంగల్ తాండూరు ప్రాంతంలో మేం కందులు పండిస్తం.

తాండూరు కొడంగల్ కందిపప్పు అంటే గొప్ప పేరు ఉంది. అచ్చంపేట ప్రాంతంలో పోతే దోసకాయలు పండుతాయి. దోసకాయ, కందిపప్పు కూర ఎంత బ్రహ్మాండంగా ఉంటది.. చికెన్ మటన్ కూడా పనికిరాదు దాని ముందు. ఇప్పుడున్న పిల్లలకు ఆ రుచి తెలవకుంటానే పోయింది. కూరగాయలు, పండ్లు పక్క రాష్ట్రాల్లో నుంచి తెచ్చుకుంటున్నం. ఇక్కడే వాటిని పండించుకుందాం' అని సూచించారు. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోకుండా ప్రజల కోసం రోజూ 18 గంటలు పనిచేస్తున్నామని, తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్రెడ్డి అన్నారు.




90% సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్లు

సోలార్ పంపుసెట్లు, వాణిజ్య పంటలు, ఇతర పంటలపై రైతులకు కలెక్టర్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ ను సీఎం రేవంత్రెడ్డి ఆదేశించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి వ్యవసాయ పనిముట్లను 90% సబ్సిడీతో అందజేయాలని, సోలార్ విద్యుత్ ద్వారా రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. రైతులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి, భూమి సారాన్ని కాపాడుతూ లాభసాటి పంటలు పండించేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో రైతు వేదికల ద్వారా అవగాహన కల్పించేందుకు అనుభవజ్ఞులైన రైతులను గుర్తించి, వారికి రూ. 1,000 గౌరవ వేతనం ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్లకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

రుణమాఫీ అయింది.. సన్నాలకు బోనస్ వస్తున్నది

రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్?లో రైతులు

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యాప్తంగా1,034 రైతు వేదికల నుంచి రైతులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముచ్చటించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు రుణమాఫీ జరిగిందని, సన్నాల సాగు ద్వారా బోనస్ వచ్చిందని వివిధ ప్రాంతాల రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

డ్రిప్ ఇవ్వండి..

నాకు మూడెకరాలు భూమి ఉన్నది. కూరగాయలు పండిస్తా. మా ఊరు వికారాబాద్ జిల్లా చౌదరి పల్లి నుంచి రోజుకు ఆరు డీసీఎంల కూరగాయలు హైదరాబాద్కు వస్తున్నాయి. 700 ఫీట్లు బోర్ ఏస్తే నీళ్లు పడుతాయి. కూరగాయల సాగుకు మాకు డ్రిప్ ఇవ్వండి. చిన్న చిన్న పవర్ వీడర్లు కూడా ఇవ్వాలి. ఆలుగడ్డ పండిస్తే లక్ష రూపాయలు వచ్చినయి. మక్కలు పెడితే మంచి లాభం వచ్చింది. హైదరాబాద్ సిటీ చుట్టూ భూములన్ని రియల్ ఎస్టేట్ వెంచర్లు అయినవి. ఒకప్పటి లెక్క పాల క్యాన్లు, కూరగాయలు సిటీకి వస్తలేవు. సిటీ చుట్టు కూరగాయలు, పండ్ల తోటలు పెంచాలి. వెంకట రామయ్య, రైతు, చౌదరి పల్లి

లక్షా 65 వేలు మాఫీ అయింది

మాది మహబూబాబాద్ జిల్లా జమాన్లపల్లి. నేను మిరప పంట ఎక్కువగా సాగు చేస్తుంటాను. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీతో నాకు రూ.1.65లక్షల పంటరుణం మాఫీ అయింది. అజ్మీరా ద్వాలి, రైతు, జమాన్లపల్లి

# రేపటి నుంచి 4 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న రైతుల ఖాతాల్లో జమ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా కార్యక్రమం కింద ఖరీఫ్ సీజన్కు సంబంధించిన పెట్టుబడి నిధులు సోమవారం నుంచి రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి వీటిని లాంఛనంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే.. గత రబీ సీజన్కు సంబంధించి.. పలు ప్రాంతాల్లోని చాలా మంది రైతులకు, ముఖ్యంగా నాలుగు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారికి ఇప్పటికీ నిధులు చేరలేదు. అప్పటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఆలస్యం జరుగుతుందని.. అందరికీ సహాయం అందుతుందని రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు గతంలో హామీ ఇచ్చినా.. రబీ బకాయిలు ఇప్పటికీ జమ కాకపోవడంతో సదరు రైతులు తీవ్ర అయోమయంలో ఉన్నారు. తమకు ఇక ఈ సాయం రానట్టేనా అని లోలోపల చర్చించుకుంటున్నారు.



రబీ బకాయిల సమస్య

గత రబీ సీజన్లో పైలట్ గ్రామాలలో మినహా. పలు చోట్ల నాలుగు ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకే రైతు భరోసా మొత్తం చేరింది. ఆ పైన భూమి ఉన్న మిగిలిన అన్నదాతలకు ఆనాటి సాయం అందని పరిస్థితి నెలకొంది. ఎన్నికల హామీలో భాగంగా ఎటువంటి పరిమితులు లేకుండా అందరికీ రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. ఆర్థిక కారణాల వల్ల కొంతమందికి రాలేదు. అప్పటి నిధులు పూర్తి స్థాయిలో అందకముందే, ఇప్పుడు ఖరీఫ్ సీజన్కు సంబంధించిన రైతు భరోసాను విడుదల చేయడంతో.. గతంలో బకాయిలున్న రైతుల్లో ఆందోళన ఎక్కువైంది. ఈసారైనా తమకు పూర్తిగా నిధులు అందుతాయా లేదా అనే సందేహంలో ఉన్నారు.

ఒకవేళ స్థానిక ఎన్నికల నేపథ్యంలో కేవలం ఖరీఫ్ సీజన్ డబ్బులు మాత్రమే జమ చేసి.. రబీ సీజన్ బకాయిలు ఇక రావని సంకేతాలు వస్తే.. అది తమకు పెద్ద అన్యాయమని నాలుగు ఎకరాల పైన భూమి ఉన్న రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు రైతులు, 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. నాలుగు ఎకరాలలోపు ఉన్న వారికి రబీ, ఖరీఫ్ రెండు సీజన్లకు (డబుల్ ధమాకా) నిధులు అందినందుకు కొంతమంది మిగతా వారిని వ్యంగ్యంగా చూస్తున్నారు. రెండుసార్లు రైతు భరోసా పొందిన వారిని చూసి, ఒక్కసారి మాత్రమే సాయం అందిన రైతులు కూడా తమకు అప్పటి రబీ, ఇప్పటి ఖరీఫ్ రెండు సీజన్ల డబ్బులు రావాలని కోరుకుంటున్నారు.

ప్రభుత్వంపై పెరుగుతున్న ఒత్తిడి

గతంలో రబీ సీజన్ రైతు భరోసా అందక ఇబ్బంది పడిన రైతులు, వాటి కోసమే ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. వారి ఆశలను తీర్చకుండానే మళ్లీ ఖరీఫ్ సీజన్ నిధులు ఖాతాల్లోకి వేయడం ప్రారంభించడం వారికి మరింత అయోమయాన్ని పెంచింది. ఈ సమస్యపై స్పష్టత ఇవ్వాలని.. అప్పుడు రైతు భరోసా రానీ నాలుగు ఎకరాల పైబడిన రైతులకు ఖరీఫ్, రబీ రెండు సీజన్లకు సంబంధించి నిధులు జమ చేయాలని ముధోల్ తాలూకా బీఆర్ఎస్ సమన్వయ నాయకులు కిరణ్ కొమ్రేవార్ ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో... ప్రభుత్వం రైతుల మధ్య ఉన్న ఈ అసంతృప్తిని తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అన్ని వర్గాల రైతులకు న్యాయం చేసి, వారికి పూర్తి ఆర్థిక భరోసా కల్పించడం ద్వారానే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోగలరు. రైతు భరోసా పథకం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.. అన్నదాతలను అప్పుల ఊబి నుంచి బయటపడవేయడం, వ్యవసాయ పెట్టుబడికి సాయం అందించడం. ఈ లక్ష్యం నెరవేరాలంటే.. పథకం అమలులో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని రైతులు, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి... రబీ బకాయిలపై స్పష్టమైన ప్రకటన చేసి, అర్హులైన ప్రతి రైతుకు నిధులు అందేలా చూడాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా.. ఈ సారి ఎకరాలతో సంబంధం లేకుండా.. అందరికీ రైతు భరోసా అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో నేటి వరకు 3 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో ఖరీఫ్ సీజన్ నిధులు జమ అయ్యాయి. రేపటి నుంచి 4 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త వాస్తవాలు వెలుగులోకి

**రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్ సహా కాంగ్రెస్, బీజేపీ నాయకుల ఫోన్లు ట్యాప్**
**రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు వెల్లడి**
**మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తింపు**
**జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీం ట్యాప్ చేసింది. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది.

సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది.



ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

# ఇరాన్ ఇజ్రాయెల్ ఉద్రిక్తతలు తెలంగాణ భవన్లో హెల్ప్లైన్ ఏర్పాటు






**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఆయా దేశాల్లో ఉంటున్న వారి కోసం ముమ్మర చర్యలు వందన, పీఎస్, రెసిడెంట్ కమిషనర్ - ౦91 9871999044 జి.రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ - ౦91 9643723157 జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్ - ౦91 9910014749 సీహెచ్. చక్రవర్తి, పౌర సంబంధాల అధికారి - ౦91 9949351270

# త్వరలో వందలో 20 మంది ఉద్యోగాలు తొలగింపు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత పెరుగుతోంది. ఇప్పటికే చాలా మందికి లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్ కంపెనీ జులైలో మరింత మందిని తొలగించాలని యోచిస్తోంది. ఈసారి తొలగింపులు సంస్థ ఫ్యాక్టరీ కార్మికులు 15 నుంచి 20 శాతం మందిని ప్రభావితం చేస్తాయని తెలుస్తోంది. కొత్త సీఈఓ లిప్-బు టాన్ మార్చిలో బాధ్యతలు స్వీకరించిన తరువాత సంస్థ త్వరలో భారీగా శ్రామిక శక్తిని తగ్గించుకోవాలని చూస్తుంది. రాబోయే కోతలు ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగులను ప్రభావితం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.


# రేపు సిట్ ముందుకు బీజేపీ నేతలు



**హైదరాబాద్, జూన్ 17**

ఎంపీ ఈటెలతో పాటు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే రఘునందన్ హాజరయ్యే అవకాశం! సాధారణ ఎన్నికల సమయంలో ఈ ముగ్గురి ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తింపు 2023 నవంబర్ 15 నుంచి ఈ ముగ్గురి ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఆధారాలు సేకరించిన పోలీసులుబీజేపీ నేతలు, వాళ్ళ ముఖ్య అనుచరులు, కుటుంబ సభ్యుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు గుర్తింపు బీజేపీ నేతల రాజకీయ ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తెలుసుకున్న ప్రభాకర్ రావు. బీజేపీ నేతలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు సైతం ట్యాపింగ్ ట్యాప్ చేసిన సమాచారాన్ని భుజంగరావుకు చేరవేసిన ప్రభాకర్ రావు బీజేపీ నేతల నియోజకవర్గాల్లో ఉన్న భారాస నేతలకు సమాచారం ఇచ్చిన భుజంగరావు

# మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళికి పర్సనల్ సెక్యూరిటీగా వ్యవహరిస్తున్న పోలీసులుకు చుక్కెదురు



C.No. 349/CP-Camp/WRL/2025

Office of the
Commissioner of Police,
Warangal, Dt. 14 .06.2025

MEMO

A news article under the caption "Vidhulanu Vadili Konda Venta Velli" has been published in Namaste Telangana daily news paper on 14.06.2025, wherein it was mentioned that, on 13.06.2025, you along with your staff have performed duties as escort/pilot and also provided Police Bandobust, during the visit programme of Sri Konda Murali, Ex-MLC in your jurisdiction, even though, there was no necessity of the same.

Further, it is noticed that, as per the proceedings of the Security Review Committee, he is not entitled for any security cover i.e Escort/Pilot. As such, these number of Police force i.e ACP, CIs, SIs were not supposed to be utilized for the above said programme.

Due to your act, the common people have been criticizing the Police. Further, this news article gone viral in social media and the image of Police is getting tarnished.

Hence, you are hereby instructed to explain as to why disciplinary action shall not be initiated against you for the above lapse. Your explanation should reach this office within (2) days from the date of receipt of this memo, failing which, it will be presumed that, you have no valid explanation to offer and disciplinary action will be taken on merits.

Please acknowledge the receipt of the memo.

Commissioner of Police,
Warangal

To

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 17**


వరంగల్ ఏసీపీ, ఇంతేజార్ గంజ్ సీఐ, ట్రాఫిక్ సీఐకి మెమోలు జారీ చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్

# కుప్పం మహిళ శిరీషను ఫోన్లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన పిల్లల చదువుకు హామీ**
**అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా**

**అమరావతి, నివాస్ న్యూస్ జూన్ 17**

చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆవెు చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.



# రేణిగుంట ఎయిర్పోర్టుకు శ్రీవారి పేరు టి టి డి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 17**

చిత్తూరు జిల్లా రేణిగుంట ఎయిర్పోర్ట్కు తిరుమల శ్రీవారి పేరును పెట్టాలని ప్రతిపాదించినట్లు టీటీడీ తెలిపింది. ఈ మేరకు ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ)కి లేఖ రాయనున్నామని వెల్లడించింది. ఇవాళ తిరుమలలో జరిగిన టీటీడీ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకుంది. బెంగళూరులో శ్రీవారి ఆలయం నిర్మించనున్నట్లు పేర్కొంది. ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు లీగల్ నోటీసులు పంపిన కేటీఆం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో ఉండగా, మీడియా ముందు ఆధారాలు లేని ఆరోపణలు చేసినందుకు మహేష్ కుమార్ గౌడ్‌కు లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్.

# అమరావతి రాజధాని నిర్మాణంలో రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 17**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక అడుగు ముందుకు పడింది. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు ప్రాజెక్ట్‌లకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ 2,787 కోట్లతో నిర్మించే ప్రాజెక్ట్‌లని ఆమోదించింది. రూ. 1329 కోట్లతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అదేవిధంగా రూ. 1458 కోట్లతో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వివరాలు వెల్లడించారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ రెండు ప్రాజెక్ట్‌లకి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోద ముద్ర వేసిందని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు.

# పల్నాడులో జగన్ పర్యటన ఖాయం



పల్నాడు జిల్లా : పోలీసుల వేధింపులు భరించలేకే వైసిపి నాయకుడు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, ఆయన కుటుంబానికి భరోసా ఇవ్వడానికి వైసిపి అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కచ్చితంగా వస్తారని మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటన అనుమతి కోసం మంగళవారం ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి కలిసి నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె. శ్రీనివాసరావును కలిశారు. అనంతరం మీడియాతో రజిని మాట్లాడేతై జగన్ ప్రజల్లోకి వస్తున్నాడంటే జనం ఆగరని పోలీసులు రకరకాలుగా వేధిస్తున్నారన్నారని అన్నారు. జగన్ పర్యటనను విఫలం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోందని, అయినా జగనన్న రెంటపాళ్లలో బుధవారం పర్యటించడం ఖాయమని స్పష్టం చేశారు. నాగమల్లేశ్వరావును టిడిపి నేతలు, పోలీసులు వేధించడం వల్లే వాటిని తాళలేక ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. తమ పార్టీకి చెందిన వారు మతి చెందితే పరామర్శకు వస్తే తప్పేంటని ప్రశ్నించారు.


# రేపు డి ఎస్ సి కీ విడుదల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 17**

ఆంధ్రప్రదేశ్ : 16,437 ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న డీఎస్సీ–2025 పరీక్షలకు సంబంధించిన పలు పేపర్ల కీ, రెస్పాన్స్ షీట్లను పాఠశాల విద్యాశాఖ బుధవారం విడుదల చేయనుంది. టి జి టి–నాన్ లాంగ్వేజ్, స్పెషల్ ఎడ్యుకేషన్, – స్కూల్ అసిస్టెంట్ గణితం అన్ని మాధ్యమాల కీ, రెస్పాన్స్ షీట్లను అందుబాటులో ఉంచనుంది. అభ్యర్థులు ఈ ప్రాథమిక కీపై తగిన ఆధారాలతో డీఎస్సీ వెబ్‌సైట్ https://apdsc.apcfss.in/ ద్వారా ఈ నెల 24లోగా అభ్యంతరాలు తెలియజేయాలని సూచించింది.

# పశ్చిమాసియాలో హైటెన్షన్.. భారత విదేశాంగ కీలక ఆదేశాలు..



Ministry of External Affairs
Government of India

STATEMENT

Indian students in Tehran have been moved out of the city for reasons of safety, through arrangements made by the Embassy. Other residents who are self sufficient in terms of transport have also been advised to move out of the city in view of the developing situation.

Separately, some Indians have been facilitated to leave Iran through the border with Armenia.

The Embassy remains continuously in touch with the community with a view to extending all feasible assistance.

Further advisories may be issued given the fluid situation.


17 June 2025

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 17**

టెహ్రాన్ లోని భారతీయ విద్యార్థులు వెంటనే నగరాన్ని విడిచి వెళ్లాలి ఇందుకు ఇరాన్ లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాట్లు కొంతమంది భారతీయులు అర్మేనియా సరిహద్దు ద్వారా ఇరాన్ ను విడిచిపెట్టేందుకు వీలు కల్పించారు ఇరాన్ లోని భారతీయులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి పరిస్థితులను వివరిస్తున్నట్లు భారత రాయబార కార్యాలయం ప్రకటన.

# రాహుల్ గాంధీ గారి జన్మదినరోజు సందర్భంగా నిర్వహించబోయే బైక్ ర్యాలీ ను విజయవంతం చేయాలి ...

**మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**



**మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 17**

జూన్ 19 తారీకు అనగా గురువారం రోజున మన ప్రియతమా నాయకులు భావి భారత ప్రధాన మంత్రి లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీపుట్టినరోజు సందర్భంగా భారత రాజ్యాంగం ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యువకునిపై వుంది అని తెలియజేస్తూ జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమం కొనసాగింపు గా దేశం లో యువజన వ్యతిరేక విధానాలు,అట్టడుగు వర్గాల వ్యతిరేకం గా హక్కులను కాలరాస్తూన్నా విధానాలపైన మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రారంభించిన వైట్ టీ షర్ట్ కార్యక్రమం కొనసాగింపు గా ములుగు జిల్లా లోని గట్టమ్మ తల్లి ఆలయం వద్ద నుండి ఉదయం 09.00 గంటలకు నిర్వహించనున్న బైక్ ర్యాలీ కి తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, అల్ ఇండియా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చెబ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లిజక్కిడి శివ చరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ స్పీకర్ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి రానున్న సందర్భంగా మంగపేట మండలం లోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల నాయకులతో పాటుగా యువజన కాంగ్రెస్ నాయకులు యువకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాల్సింది గా కోరుతూ

# ఒక్క క్లిక్ తో మీ బ్యాంకు ఖాతా ఖాళీ!

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి డీజీపీ హరీష్ కుమార్ గుప్తా




**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 17**

డిజిటల్ యుగంలో ఇంటర్నెట్ వినియోగం విస్తృతంగా పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల కూడా వేగంగా పెరుగుతున్నాయని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, సోషల్ మీడియా ఖాతాలపై సైబర్ దాడులు జరగడం అనేది నేడు సర్వసాధారణంగా మారిందన్నారు. ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ ల వినియోగం పెరగడంతో సోషల్ మీడియా ఖాతాలకు (ఉదా: వాట్సాప్, టెలిగ్రామ్ తదితర....) తెలియని మొబైల్ ఫోన్ నంబర్లు మరియు గ్రూపుల నుండి APK (Android Package) (ఉదా: PM KISAN YOJANA no009.apk, ICICI Bank Credit Card Apply.apk, SBI ekyc.apk, YonoSBI.apk) ఫైల్స్ తరచుగా వస్తున్నాయన్నారు. కొన్ని APK ఫైల్స్ లో మాల్వేర్ , స్పైవేర్ లేదా ట్రోజన్ కోడ్‌లు ఉంటున్నాయన్నారు. యూజర్ తెలియకుండా ఏపీకే (Android Package) ఫైల్స్ ను క్లిక్ చేసిన వెంటనే ఫోన్‌లో ఉన్న వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ డిటైల్స్, పాస్వర్డ్స్, కాంటాక్ట్స్, మెసేజ్‌లు, గ్యాలరీ ఫైల్స్ వంటి వ్యక్తిగత డేటా హ్యాకర్ల చేతిలో పడతాయన్నారు. వాళ్ళు ఒకే ఒక్క క్లిక్ తో ఖాతాలో ఉన్న డబ్బు మొత్తాన్ని ఖాళీ చేయడంతో పాటుగా మొబైల్లో ఉన్న వ్యక్తిగత సమాచారం ఆధారంగా బ్లాక్ మెయిలింగులకు దిగుతారన్నారు. మొబైల్ ఫోనులకు ఎస్ఎంఎస్ల ద్వారా వచ్చే ఓటిపిలను కొన్ని యాప్‌లు చోరీ చేస్తున్నాయని తెలిపారు.

వాస్తవ సంఘటన: ఇటీవల సత్యసాయి జిల్లా కనగానిపల్లి ప్రాంతానికి చెందిన ఒక రైతు వాట్సప్ కు కేంద్ర ప్రభుత్వ పథకం అయిన పీఎం కిసాన్ యోజన పేరుతో నకిలీ ఏపీకె ఫైలు రాగా ఆ రైతు దానిని అధికారిక యాప్ గా భావించి డౌన్లోడ్ చేయడంతో ఆ రైతు యొక్క ఎస్. బి ఐ. బ్యాంకు ఖాతా నుండి 94,000 రూపాయలు సైబర్ నేరగాళ్లు కాజేయడం జరిగిందన్నారు.

హానికరమైన ఏం పీకే. ఫైలు యొక్క దశలవారీ పని తీరు:

1. డౌన్‌లోడ్ ? ఇంటర్ నెట్ ద్వారా హానికరమైన యాప్ డౌన్‌లోడ్.
2. ఇన్‌స్టలేషన్ ? యాప్ ఇన్‌స్టలేషన్.
3. యాక్టివేషన్ ? యాప్‌ను ఇన్‌స్టలేషన్ చేసిన వెంటనే యాక్టివేషన్ ప్రక్రియ ప్రారంభమై, యాప్‌లో దాగి ఉన్న వైరస్ లేదా హానికర కోడ్ పనిచేయడం మొదలవుతుంది.
4. సమాచారం దొంగతనం ? బ్యాంకింగ్ సమాచారం (లాగిన్ వివరాలు, ఖాతా నంబర్లు), వ్యక్తిగత వివరాలు (పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఆధార్), కీ లాగింగ్ (టైప్ చేసిన మాటలు/పాస్వర్డ్లు), ఓటిపి లు ఉన్న ఎస్ ఎం ఎస్ సందేశాలు సైబర్ నేరగాళ్లు కాజేస్తారు.
5. మోసాలు మరియు దొంగతనం ? చోరీ చేసిన డేటా ఆధారంగా అక్రమ లావాదేవీలు, మన పేరుతో బ్యాంకు ఖాతాలు తెరవడం, లోన్‌లు, బెదిరింపులు మరియు బ్లాకు మెయిలింగులు.

సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

1. ప్రమాదకర APK ఫైల్స్ ను డౌన్‌లోడ్ చేయవద్దు.
2. గూగుల్ ప్లే స్టోర్ నుండి మాత్రమే యాప్ లను డౌన్లోడ్ చేసుకోవాలి.
3. యాప్ అనుమతులను పూర్తిగా పరిశీలించడం. ఒక యాప్‌కు అవసరం లేని పర్మిషన్‌లు (ఉదా: క్యాలిక్యులేటర్ యాప్ కెమెరా అనుమతులు కోరడం) ఉంటే ఆ యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు.
4. గూగుల్ ప్లే ప్రొటెక్షన్‌ను Play Store ? Play Protect ? Settings ?%Scan apps with Play Protect" ను ఆన్ చేసి ఉంచండి.
5. ఆధునిక యాంటీ వైరస్/మొబైల్ సెక్యూరిటీ అప్లికేషన్‌లను ఇన్స్టాల్ చేసుకోవడం. Avast, Norton, Bitdefender వంటి నమ్మదగిన యాంటీ వైరస్ యాప్‌లను తమ మొబైల్ లో ఇన్ స్టాల్ చేసుకోవడం.
6. బ్యాంకింగ్ యాప్‌లు ఉపయోగిస్తున్నప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, అధికారిక బ్యాంకింగ్ యాప్ లతో మాత్రమే లావాదేవీలు జరపడం.

ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండి, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా ఉండటం, అపరచితుల నుండి వచ్చిన ఫోన్ కాల్స్ కు స్పందించకుండా ఉండటం, బ్యాంకింగ్ లేదా వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయకుండా అప్రమత్తతతో వ్యవహరిస్తేనే సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని డీజీపీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు.

ఎవరైనా సైబర్ క్రైమ్ బారినపడితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయవలసిందిగా డీజీపీ కోరారు.

# బీసీలకు స్థానిక సంస్థల రిజర్వేషన్ 42% శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

## మేమెంతో మా వాటా అంతా. బీసీలంతా మహాదీక్షకు తరలిరావాలి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్ర బోస్ నేత

**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ జూన్ 17**



ఈరోజు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సామాజిక ప్రజా సేవకులు వలస సుభాష్ చంద్ర బోస్ నేత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థ 42 శాతం రిజర్వేషన్ అమలు తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలు రిజర్వేషన్ పక్క అమలు చేయాలని దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు మేమెంతో మా వాటా అంతా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ శాతాన్ని 42% అసెంబ్లీ లో తీర్మానం చేయడం శుభపరిణామం అని ఆచరణలో మాత్రం రిజర్వేషన్ నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదని ఆయన అన్నారు కేంద్ర ప్రభుత్వంతో పోరాడి 9 షెడ్యూల్లో చేర్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు ఒత్తిడి పెంచేందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న ఇందిరా పార్కు ధర్నా చౌక్ దగ్గర మహా దీక్ష చేపడుతున్నట్టు అధిక సంఖ్యలో బీసీ కుల సంఘ నాయకులు అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు లేదంటే బీసీలమంతా ఏకమై గ్రామ గ్రామాన ఉద్యమం చేపడతామని ఆయనే పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న వెనుకబడి వర్గాలు రాజ్యాధికార స్థానంలో వారి స్థానం ఎక్కడ ఉంది ఆయనే ప్రశ్నించారు ఉద్యమాల ద్వారానే హక్కుల సాధించుకోవడం జరుగుతుందని పోరాటానికి బీసీలందరం ఐక్యతతో ముందుకు వెళ్దామని వలస సుభాష్ చంద్ర బోస్ నేత పేర్కొన్నారు

# గవర్నమెంట్ ఉపాధ్యాయులల్లో ఆణిముత్యం ఎంపీపీఎస్ స్కూల్ హెడ్మాస్టర్ హనుమంతరావు



భద్రాద్రి కొత్తగూడెం నివాస్ న్యూస్ జూన్ 17 వినపాక మండలంలోని ఏడుల్లా బయ్యారం మారుమూల ప్రాంతంలో గల బిసి రావిగూడెం ఎంపీపీస్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు స్కూల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు నిరంతరం కృషి చేశారు ఆయన శ్రమ ఫలితంగా ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపించే తల్లిదండ్రులకు గవర్నమెంట్ స్కూలు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి "ప్రైవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు" అంటూ గ్రామంల్లోని విద్యార్థుల తల్లిదండ్రులను గవర్నమెంట్ స్కూల్లో చేర్పించే విధంగా కృషి చేశారు గడిచిన సంవత్సరంలో కనీసం స్కూల్లో ఐదుగురు విద్యార్థులు ఉండగా దానిని 20కి పైగా పెంచేందుకు కృషిచేసిన స్కూల్ హెడ్మాస్టర్ హనుమంతరావును కృషిని గ్రామ ప్రజలు కొనియాడారు

# అతిసార వ్యాధి నివారణ పై ఈ నెల 16 నుంచి జూలై 31 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

## 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్' పోస్టర్ల ను విడుదల చేసిన వైద్య అధికారులు సిరి చందన, రాంబాబు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్..

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 17. అతి సార వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఈనెల 16వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులు సిరి చందన, రాంబాబు నాయక్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ లు సిబ్బందిని ఆదేశించారు. పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరు పిహెచ్సిలోని సమావేశ హాలులో మంగళవారం 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ' పై ముద్రించిన గోడ ప్రతులను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరి మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో కలుషిత నీటి కారణంగా అతిసార వ్యాధి ప్రబలే అవకాశం ఉందని, దీని కారణంగా మండలంలో ఎటువంటి మరణాలు ముఖ్యంగా ఐదు సంవత్సరాల లోపు వయసు గల పిల్లల మరణాలు సంభవించకుండా నివారించాలని జిల్లా యంత్రాంగం లక్ష్యం అన్నారుస ఈ సందర్భంగా మరోవైద్యాధికారి రాంబాబు నాయక్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఐదు సంవత్సరముల లోపు పిల్లల అందరికీ రెండు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు 14 జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ అతి సార నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సురక్షితమైన త్రాగునీరు తీసుకోవడంతో పాటు, అతి సార



వ్యాధి సోకితే తీసుకోవలసిన జాగ్రత్తలపై తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అతి సార వ్యాధి నివారణపై ప్రచురించిన పోస్టర్లను అన్ని ప్రధాన కూడలి లో ప్రదర్శించాలన్నారు. అంగన్వాడి సిబ్బంది వారి పరిధిలో పోషకాహార లోపం, డయేరియాతో బాధపడుతున్న వారి వివరాలను దగ్గరలోని ఆరోగ్య సిబ్బందికి తెలియజేసి వారికి పూర్తి చికిత్సా అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జానీ భాష ,మేల్ స్టాఫ్ నర్స్ వీరయ్య, ఫార్మసిస్ట్ ఫాతిమా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలకు తస్మాత్ జాగ్రత్త

### పధకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న నేరగాళ్లు

### అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట: కమిషనర్ రాజశేఖర్‌బాబు

రాజమహేంద్రవరం. నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 17: సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని మాయమాటలతో మోసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ పథకాల పేరుతో డబ్బులు పడతాయని నమ్మబలికించి, అమాయకులను మోసం చేస్తున్న సంఘటనలు నగరంలో నమోదవుతున్నాయి. తాజాగా నగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు మహిళలకు ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు, "మీ తల్లికి వందనం పడిందా? మీ అకౌంట్ హోల్డ్‌లో ఉంది" అంటూ వారిని నమ్మబలికారు. తద్వారా వారి ఫోన్ల నుంచి పలు దఫాలుగా డబ్బులు వేరొక ఖాతాలోకి మళ్లించి మోసం చేశారు. సైబర్ నేరాల నివారణకు ముందస్తు జాగ్రత్తలే మార్గమని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, ఐ.పి.ఎస్. పేర్కొన్నారు. ప్రజల్లో సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు కమీషనరేట్ పరిధిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్టులపై అవగాహన కల్పించడం వల్ల నగరంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలియని వ్యక్తులకు ఫోన్ స్క్రీన్ షేర్ చేయడం, బ్యాంక్



వివరాలు ఇవ్వడం, ఓటీపీ వివరాలు చెప్పడం వంటి చర్యలకు పాల్పడొద్దని హెచ్చరించారు. "మీ అవసరాన్ని ఆసరాగా చేసుకొని డబ్బులు పడతాయని మోసం చేయడం సైబర్ నేరగాళ్ల మామూలు పద్ధతిగా మారింది. కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి" అని కమిషనర్ రాజశేఖరబాబు పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రజలు ఇటువంటి మోసాలకు గురికాకుండా ఉండేందుకు తప్పనిసరిగా అవగాహనతో ఉండాలని, అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## క్రోసూరు గ్రామ ప్రజల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలి. చెరువులో మట్టి తోలాటం ఆపి, చెరువుకు నీళ్లు పెట్టి, కొండ క్రింద ప్రజలకు సుమారు 6 నీళ్ళ ట్యాంకర్ ల ద్వారా నీళ్ళు అందించాలని డిమాండ్..

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 17. మహిళా సంఘం ఆధ్వర్యంలో క్రోసూరులోని గ్రామ ప్రజలు ఇబ్బంది పడకుండా మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని , మండల అభివృద్ధి అధికారి – పంచాయితీ సిబ్బందికి మంగళ వారం రోజు మెమోరాండం ఇవ్వండి మైనదని వారు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ఎనిమిదో వార్డులో కొత్తూరు ప్రాంతవాసులు పంచాయతీ సిబ్బంది ఆదినారాయణతో మాట్లాడుతూ మా ప్రాంతంలోని 300 బోరు బావులలో ఎక్కువ బోరుబావులు ఎండిపోవడం జరిగిందని , మా ప్రాంతంలో ఒక పంచాయతీ పంపు కూడా లేకపోవడంతో రోజువారి నీటి అవసరాలకు చాలా ఇబ్బందిగా పడుతున్నమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పంచాయతీ వారు నాలుగు , ఐదు రోజులకు ఒకసారి మంచినీటి ట్యాంకర్ పంపిస్తే మంచినీటి అవసరాలు ఎలా తీరుతాయని అక్కడ ఉన్న ప్రజలు నిలదీయడం జరిగింది. మహిళా సంఘం క్రోసూరు మండల బాధ్యులు వి.అనూష మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉ న్నప్పటికీ క్రోసూరు చెరువు ఖాళీ చేసిన ప్రతి సందర్భంలోనూ కొండ కింద ప్రాంత నివాసము ఉంటున్న పేద ప్రజలు, , కొత్తూరు , ఇతర ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని , అటు ప్రజాప్రతినిధులు , ఇటు అధికారులు ప్రజల ఇబ్బందులు తొలగించడానికి శాశ్వత పరిష్కారం గురించి ఆలోచించకుండా క్రోసూరు చెరువులో నీళ్ళు ఎల్లపెట్టి మట్టిని తవ్వుతున్నారని కనీసం ప్రజలకు నీళ్ళ కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ప్రత్యామ్నాయ మార్గం చూడకుండా ప్రజలను ఇబ్బంది పెట్టడం సరైంది పద్ధతి కాదని వారు వాపోతున్నారు. ఈ విషయమై



మండల అభివృద్ధికి అధికారి ని కలిసి , క్రోసూరు చెరువులో నీటిని నింపకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పిన నేపధ్యంలో , చెరువుకు నీరు నింపినప్పటికీ భూగర్భ జలాలు పెరగటం లేదు అని చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు తిమ్మిశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ వెంటనే సమస్య తీవ్రతను పరిశీలించి క్రోసూరు చెరువుకు నీరు నింపి భవిష్యత్తులో కొండ క్రింద ఉన్న ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని, బోరు బావులు ఏర్పాటు లాంటి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా కూడా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాన్ బీ, షేక్ బుజ్జి , నిమ్మకాయల గాంధీ, షేక్ ఖాసింబి, షేక్ హుస్సేన్ బి, షేక్ సైదాబీ , ముజార్ అల్లాభి , మొజార్ ధరియాబి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి 'పొలం పిలుస్తోంది'



కృష్ణా : నివాస్ న్యూస్ ప్రతినిధి కృష్ణా జిల్లాలో ఈ నెల 17వ తేదీ మంగళవారం నుండి 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి మనోహరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారానికి రెండు రోజులు వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులతో క్షేత్ర సందర్శన, చర్చాగోష్టి నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి మంగళ, బుధవారాలు ముందస్తుగా తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలను సందర్శిస్తారని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనుసరించాల్సిన నూతన పద్ధతులను ఆయా శాఖల అధికారులు రైతులకు తెలియజేస్తారని చెప్పారు.

# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

## ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.

నివాస్ సినిమా న్యూస్

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.